# జీవితం మళ్లీ చిగిర్చింది



- నేతి లక్ష్మీప్రసాద్

"బ్రతుకు బుగ్గి చేసిన సారా" కథల పోటీలో ఈ వారం ఎన్నికయిన కథ

**పని చేస్తోందేగాని రాధ మనసు ఎక్కడో ఏదో ఆలోచిస్తోంది. ఆఫీసరు వచ్చాడు. అందరూ లేచి నిలబడి విష్ చేశారు. పర ధ్యానంలో ఉన్న రాధ మాత్రం లేవలేదు.**

"ఏమిటే ఎక్కడున్నావ్ నువ్వు! ఆఫీసురొస్తే లేవలేదేం!" అంటూ పక్కసీటు పద్మ అడిగింది.

"మనసేం బాగలేదే! తెల్లారి లేస్తే అన్నీ సమస్యలే. అమ్మాయికి డొనేషన్ కట్టి స్కూల్లో చేర్చాలి. చేతిలో నయాపైసా లేదు. ఏం చేయాలని.. ఆలోచిస్తూ పరధ్యానంలో వుండి ఆఫీసరొస్తే గమనించలేదంది" రాధ.

"మరిప్పుడేం చేయాలనుకుంటున్నావ్?"

"ఆఫీసర్నడిగి జి.పి.యఫ్. లోన్ పెట్టి డొనేషన్ కట్టి చేర్పించాలనుకుంటున్నాను!" అంది రాధ.

మరి దానికాలస్యమేంటి? జి.పి.ఎఫ్.లో ఉండే డబ్బు నీకేగా? ఆలోచన ఎందుకు, అప్లై చెయ్" అంది పద్మ.

రాధ అఫీసరు గదికెళ్ళింది. "సార్!" అంది తల వంచుకొని.

"ఏంటి రాధా?" అన్నాడు ఆఫీసరు.

"ఓ చిన్న రిక్వెస్ట్ సార్! అమ్మాయికి డొనేషన్ కట్టి స్కూల్లో చేర్పించాలి. ఐదు వేలు అవసరం. నా జి.పి.యఫ్.లోంచి లోను తీసుకోవాలనుకుంటున్నాను" అంది.

"అది నీ డబ్బేగా! అలాగే తీస్కో. అప్లికేషన్ రాసి తీసుకురా!" అన్నాడు ఆఫీసరు.

రాధ అప్లికేషన్ రాసి తీసుకొచ్చింది.

ఆఫీసరు లోను శాంక్షన్ చేశాడు.

డబ్బు తీసుకొని ఇంటికి బయలుదేరింది రాధ. డబ్బు చేతికొచ్చిందేగానీ టెన్షన్ పెరిగిపోయింది. ఇంటికి తీసుకెళ్తే భర్త తాగుడుకు తగలేస్తాడు. అన్న ఆలోచన వచ్చేసరికి భయం వేసింది రాధకు.

ఇంటికొచ్చి బీరువా తీసి బట్టల కింద భర్తకు కనబడకుండా దాచింది.

అర్ధరాత్రి అవుతోంది. రాధ భర్త బాబు బాగా తాగొచ్చి ఏదో వాగుతూ తలుపు నెట్టుకొని లోపలికొచ్చాడు.

"అప్పుడే తొంగున్నావేంటే!" అన్నాడు కోపంగా.

"బాగా తాగొచ్చి అర్ధరాత్రి అంకాలమ్మ సివాలన్నట్టు అరుస్తావేం! తాగకుండా ఉండలేవా!" అంది రాధ.

"ఈసారికి క్షమించు ఇక మీదట తాగను రాధా!" అన్నాడు.

"భోజనానికి లేవండి" అంది.

"దారిలో తినొచ్చాను" అన్నాడు.

# సారాపై నారీసమరం

సారాను అదుపుచేయడంలో ఎక్సైజ్ శాఖ విఫలం కావడంతో మహిళలే కొంగు బిగించిన సంఘటన ఇటీవల మహబూబ్ నగర్ జిల్లా కొత్తకోట పట్టణంలో చోటు చేసుకుంది. భర్తలు సారా తాగొచ్చి పెట్టే హింసాయుత పరిస్థితులు వారిని ఆందోళన దిశగా పురిగొల్పాయి. అంతే.. బాధిత మహిళలంతా ఆ ఊరి రామాలయం పక్క వీధిలో ఒకచోట చేరారు. సారాను ఎలా అదుపుచేయాలో ఆలోచించారు. కొత్తకోటలో ఎక్సైజ్ సర్కిల్ కార్యాలయం ఉంది. ఇందులో ఇన్‌స్పెక్టరుతో పాటు ఇద్దరు ఎస్.ఐ.లు, 10 మంది కానిస్టేబుళ్ళు ఉన్నారు. కానీ సారా ప్రవాహం ఆగలేదు.



భర్తలు సారా తాగుతూ ఇంట్లోని మహిళలను, పిల్లలను బాధించసాగారు. డ్వాక్రా గ్రూపులకు చెందిన నర్సమ్మ, అలివేలు, బీసమ్మ, బాలకిష్టమ్మ, తెలుగు లక్ష్మి, శ్రీరంగాపురం లక్ష్మి తదితరులు మహిళలను పోగుచేశారు. సారా అమ్ముతున్న వారిపై మూకుమ్మడిగా దాడి చేశారు. మొదట మహిళలను బెదిరించేందుకు సారా అక్రమ వ్యాపారులు ప్రయత్నించారు. అయితే మహిళలకు నాయకులు హమాలీ సత్యం యాదవ్, హనుమంతు యాదవ్, ముంత రాములు యాదవ్, బాలరాజ్ యాదవ్ అండగా నిల్చారు. దాంతో మహిళలు వందలాది లీటర్ల సారాను స్వాధీనం చేసుకున్నారు. సుమారు 500 లీటర్ల సారా బాటిళ్ళు, క్యాన్‌లు, తిత్తులలో లభ్యమైంది. దీనిని ఏడో నెంబరు జాతీయ రహదారి వరకు ప్రదర్శనగా తీసుకెళ్ళి ధ్వంసం చేశారు.

కొత్తకోట చౌరాస్తాలో రాస్తారోకో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎక్సైజ్ సీఐ పాల్గొని సారా ప్రవాహాన్ని అపుతామని మహిళలకు హామీ ఇచ్చారు. ❋

తన అదృష్టానికి ఏడుస్తూ రాధ ఎప్పుడు నిద్రపోయిందో తనకే తెలియదు.

బాబుకు నిద్ర పట్టలేదు. రాధ వైపు చూశాడు. మంచి నిద్రలో వుంది. మెల్లిగా తాళాలు తీసుకొని బీరువా తీసి వెదికి డబ్బు తీసుకొని వీధిన పడ్డాడు. కాళ్ళు సరాసరి సారా దుకాణం వైపు నడిచాయి. సారా కొట్లో దీపం వెలుగుతూనే వుంది. అక్కడ వున్న పేకాటగాళ్ళతో కూడా కలిసి ఒళ్ళు తెలీనంతగా తాగి, మత్తు ఎక్కువై అక్కడే పడి నిద్రపోయాడు బాబు.

తెల్లారింది. కళ్ళు నులుముకొని నిద్ర లేచింది రాధ. ఎదురుగా వున్న బీరువా తాళం తెరిచి వుంది. దానికే తాళాలు వేలాడుతున్నాయి.

రాధకు గుండె ఆగినంత పనైంది. ఆదుర్దాగా లేచి చూసింది. రాత్రి తాను పెట్టిన డబ్బు మాయమైంది. గుండెలు పగిలేలా ఏడ్చింది. కన్నీరు కట్టలు తెంచుకొని ప్రవహించింది. భర్త మీద కోపంతో శరీరమంతా ఒణికిపోతోంది. కళ్ళు చింతనిప్పుల్లా వున్నాయి.

సరాసరి సారా దుకాణానికి పరుగు దీసింది.

అక్కడ భర్త ఏ స్వర్గసీమల్లోనో విహరిస్తూ మత్తులో నవ్వుకుంటున్నాడు. ఒక్క ఉదుటున మీద పడి జుట్టు పట్టుకొని లేపింది. చుట్టూరా వున్నవాళ్ళు నివ్వెరపోయి చూస్తున్నారు. రాధలో కర్తవ్యం ముందు భయం, సిగ్గు, అభిమానం చచ్చిపోయాయి. చొక్కా కాలరు పట్టుకొని వూపింది. భర్త కాస్త తెలివిలోకొచ్చాడు. రాధను చెంపమీద బలంగా కొట్టాడు. బలంగా నెట్టాడు. రాధ వెల్లకిలా పడింది. తనూ పడ్డాడు.

రాధ లేచి భర్తను భుజం మీద ఆనించుకొని ఇంటికి తీసుకొచ్చింది.

"నువ్వసలు మనిషివేనా? నీకేమైనా బుద్ధుందా? డబ్బు కట్టి పిల్లను స్కూల్లో చేర్పించాలని లోన్ పెట్టి డబ్బు తీసుకొచ్చి బీరువాలో పెడ్తే నీ పాడు తాగుడుకు తగలేస్తావా? అంతకన్నా మా ఇద్దర్నీ గొంతు పిసికి చంప కూడదూ?" అంటూ ఏడుస్తూ కసిగా తిట్టింది భర్తను.

బాబుకు కాస్త నిషా తగ్గింది. "నాకున్న చదువుకి ఉద్యోగం ఎక్కడా దొరకలేదు. ఏం చేయమంటావ్! ఆ టెన్షన్‌కు వెధవ తాగుడు అలవాటయింది. తాగకపోతే నరాలన్నీ ఒక్కసారి బిగుసుకుపోతాయి. అప్పుడు నా మనసు, బుద్ధి, నాశరీరం నా స్వాధీనం తప్పుతాయి. నాలో విచక్షణ చచ్చిపోయి ఏది మంచో, ఏది చెడో అనేది గుర్తుండదు. నన్నేం చేయమంటావ్ చెప్పు?" అన్నాడు బాబు.

ఆ మాటలకు రాధ మనసులో ఓ పిసరంత సానుభూతి కలిగింది. భర్త గుండెల మీద పడి ఏడ్చింది. రాధను పొదివి పట్టుకొని తానూ ఏడ్చాడు.

మరుసటి రోజు తనకు బాగా తెలిసినవాడి దగ్గర అప్పు తీసుకొని కూతుర్ని బళ్ళో చేర్పించాడు. స్నేహితుడి ద్వారా చెప్పించి ఓ ఆటో బాడుగకు ఇప్పించేలా చేసుకొని సంఘంలో ఒక ఆదర్శమైన వ్యక్తిగా మారాడు.

మోడుబారిన రాధ జీవితం మళ్ళీ చిగిర్చింది. ❋

# సింగిల్ పేజీ కథలకు ఆహ్వానం

'ప్రియదత్త' సకుటుంబ సచిత్ర వార పత్రికలో సింగిల్ పేజీ కథలు ప్రచురణార్ధం రచయిత(త్రు)లకు ఆహ్వానం పలుకుతున్నాం. సింగిల్ పేజీ కథలు పంపేవారు ఈ క్రింది సూచనలు గమనింప కోరతాము.

✪ కథ అర ఠావు సైజులో 3 పేజీలు మించరాదు.

✪ పేజీకి ఒక వైపు మాత్రమే రాయాలి.

✪ కథ తమ స్వీయ రచన అని, అముద్రితమని, హామీ పత్రాన్ని విధిగా జతపరచాలి.

✪ కథ చివరిభాగంలో, చిరునామాను వ్రాయాలి.

✪ కథలను త్రిప్పి పంపగోరువారు తగినన్ని స్టాంపులంటించిన స్వంత చిరునామా గల కవరును జతపరచాలి. - ఎడిటర్

ఈ రచయితకు బహుమతి సొమ్ము త్వరలోనే అందజేయబడుతుంది.

- ఎడిటర్